బీసీల భవిష్యత్తు బీసీల చేతుల్లోనే..

'కాసాని'ని గెలిపించుకుని పాలనా శక్తిని చాటాలి

బలహీన వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది బీఆర్ఎస్సేనంటున్న బీసీ నేతలు

బీసీలను మభ్యపెట్టడం ఇంకా సాగదని.. కాంగ్రెస్ వంటి ఆధిపత్య వర్గాల పార్టీలను ఓడించే సమయం వచ్చిందని బీసీ వర్గాలు తేల్చి చెబుతున్నాయి. ఎక్కడ బీసీ నిలబడినా గెలిపించే బాధ్యతను బీసీలు తీసుకోవాలని బీసీ నేతలు పేర్కొంటున్నారు. బలహీనవర్గాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది బీఆర్ఎస్సేనని.. చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల్లో బీసీలకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరుతున్నారు. బీసీలను అణచివేయాలన్న లక్ష్యంతో బీసీ నాయకత్వాన్ని ఎదగనీయకుండా కుట్రలు పన్నుతున్న కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో బీసీల ఐక్యత, ఓటు దెబ్బ రుచి చూపించాలని పిలుపునిస్తున్నారు. బీసీల భవిష్యత్తు బీసీల చేతుల్లోనే ఉందన్న వాస్తవాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలని సూచిస్తున్నారు. బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుని బీసీ కులాల బలాన్ని చాటుదామని పిలుపునిస్తున్నారు. లేకపోతే వచ్చే ఐదేండ్లు అగ్ర కులహంకారానికి తలొగ్గి పనిచేయాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

- రంగారెడ్డి, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ)

జ్ఞానేశ్వర్ గెలుపు.. అభివృద్ధికి మలుపు

చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు.. మన ప్రాంత అభివృద్ధికి మలుపు. బడుగు, బలహీన వర్గాల గొంతుకైన జ్ఞానేశ్వర్‌కు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎంపీ టికెట్ ఇవ్వడం అభినందనీయం. కులమతాలు, పార్టీలకు అతీతంగా కారు గుర్తుకు ఓటు వేసి కాసానిని గెలిపించుకోవాలి. అధికారం ఎక్కడ ఉంటే అక్కడ జంపులు చేస్తూ ప్రజలను మోసం చేసే బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులను ఎవరూ నమ్మరాదు. **- యూనుస్, తాండూరు**

బీసీల అభివృద్ధికై జ్ఞానేశ్వర్‌కు ఓటేయాలి

96 కులాల బీసీ ఐక్య వేదికను ఏర్పాటు చేసి బీసీలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చిన చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయం. ఇప్పటివరకు చేవెళ్లలో బీసీలకు ఎంపీ టికెట్ దక్కలేదు. కేసీఆర్ బీసీలను గుర్తించి బీసీల ముద్దుబిడ్డ కాసానికి ఎంపీ అవకాశం కల్పించడం చాలా సంతోషంగా ఉన్నది. కులమతాలకు అతీతంగా కారు గుర్తుకు ఓటు వేసి జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలి.

- మోహన్, తాండూరు

బీసీల ఐక్యతను చాటుతాం

చేవెళ్లలో బీఆర్ఎస్ అభ్యర్థి కాసానిని భారీ మెజార్టీతో గెలిపించి బీసీల బలం, ఐక్యతను చాటుతాం. కాంగ్రెస్, బీజేపీలతో ప్రజలకు ఒరిగిందేమీ లేదు. అమలుకు సాధ్యం కాని హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్న రెండు పార్టీలకు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెపుతారు. బీసీలందరం ఏకమవ్వాల్సిన సమయం ఆసన్నమైనది. **- పెద్దోళ్ల ప్రభాకర్, బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల మండల అధ్యక్షుడు**

జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి చేవెళ్ల అభ్యర్థి, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించి బీసీల ఐక్యతను చాటుతాం. ఇదివరకు రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగానే చూసాయి. ఇప్పుడు అలా జరుగనివ్వం. బీసీలు ఏకమై రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాల్సిన సమయం వచ్చింది.

- ఎదిరె రాములు, బీసీ సెల్ బీఆర్ఎస్ చేవెళ్ల మండల అధ్యక్షుడు

బడుగు, బలహీన వర్గాల గొంతుక కాసాని

బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచినా చేవెళ్ల పార్లమెంటు ప్రజలకు ఒరిగేదేమీ లేదు. రంజిత్‌రెడ్డి గెలిస్తే రాహుల్‌గాంధీ భజన చేస్తారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలిస్తే మోదీ భజన చేస్తారు. బడుగు, బలహీన వర్గాల అభ్యర్థి గొంతుక పార్లమెంటులో మోగాలంటే కాసానిని భారీ మెజార్టీతో గెలిపించాలి. **- పి.అశోక్, వికారాబాద్**

బీసీల ముద్దు బిడ్డ కాసానిని గెలిపించాలి

బీసీల ముద్దు బిడ్డ, 93 బీసీ కులాలను ఏకం చేసి బీసీల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను చేవెళ్ల ఎంపీగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నది. కాసానిని గెలిపించుకుంటేనే తెలంగాణ రాష్ట్రం మనుగడ కొనసాగుతుంది. మన జ్ఞానేశ్వర్ గెలిస్తే చేవెళ్లలో ప్రజల సమస్యలపై పార్లమెంటులో ప్రశ్నిస్తారు.

- డి.అశోక్, పట్లూర్, మర్పల్లి

ఐక్యంగా నిలబడతాం.. సత్తా చాటుతాం..

వెనుకబడిన వర్గాలంటే కేవలం రాజకీయ పక్షాలకు ఓటు బ్యాంకే కాదు. వారికీ ఆత్మాభిమానం ఉన్నది. పల్లకి మోసే సంప్రదాయానికి తెరదింపి రాజకీయంగా ముందడుగు వేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తాం. ఎన్నికల్లో బీసీ వర్గానికి చెందిన కాసానికి బీఆర్ఎస్ టికెట్ ఇవ్వటం మాపై ఉన్న అభిమానానికి నిదర్శనం.

- పరికి నిరంజన్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు

కలిసికట్టుగా అహంకారానికి సమాధానం చెబుదాం

చేవెళ్ల నియోజకవర్గంలో బీసీ వర్గానికి బీఆర్ఎస్ మినహా ఇతర ఏ పార్టీ ప్రాధాన్యత ఇవ్వలేదు. రాజకీయానుభవం కలిగిన సీనియర్ నేత, బీసీ వర్గాల ప్రతినిధి కాసానికి టికెట్ ఇచ్చి వెనుకబడిన వర్గాల పట్ల బీఆర్ఎస్ తన చిత్తశుద్ధిని చాటుకున్నది. ఎన్నికల్లో కలిసికట్టుగా బీసీలంతా నిలిచి తమ ఐక్యత పట్ల అహంకారపూరితంగా మాట్లాడే పార్టీలకు, నేతలకు గట్టి సమాధానం చెబుతాం.

- వాలా హరీశ్‌రావు

బీసీల సత్తా చూపిస్తాం

చేవెళ్లలో బీఆర్ఎస్ అభ్యర్థి కాసానిని భారీ మెజార్టీతో గెలిపించి బీసీల సత్తా చూపిస్తాం. బీసీలంతా ఒక్కటయ్యే మంచి అవకాశం వచ్చింది. బీసీలు చట్టసభల్లో ఉంటేనే బీసీలకు న్యాయం జరుగుతుంది. గతంలో అన్ని రాజకీయ పార్టీలు బీసీల ఓట్లను వాడుకొని గెలుపొందారు. బీసీలు ఏ పార్టీలో ఉన్నా పార్టీలకతీతంగా గెలిపించుకుందాం. **- గిరినందన్‌గౌడ్**

కాసాని గెలుపుతో బీసీలకు న్యాయం

బీసీలంతా ఏకమై చేవెళ్లలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉన్నది. బీసీల గళం ఢిల్లీలో వినిపించాలంటే బీసీలను పార్టీలకు అతీతంగా గెలిపించుకోవాలి. చేవెళ్ల పార్లమెంట్ పరిధిపై కాసానికి అవగాహన ఉంది. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఒక బీసీ బిడ్డను గుర్తించి టికెట్ ఇవ్వడం సంతోషించదగ్గ విషయం.

- పబ్బు శ్రీనివాస్

జ్ఞానేశ్వర్‌ను బీసీలు గెలిపించాలి

బీసీల సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తి కాసాని జ్ఞానేశ్వర్‌ను బీసీలందరూ కలిసి గెలిపించాలి. గతంలో ఆయన బీసీల అభ్యున్నతి కోసం ఎంతో కృషిచేశారు. ఆయన చేసిన పోరాటాల ఫలితంగా ఎంతో మంది బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగారు. ఉమ్మడి రంగారెడ్డిజిల్లా చైర్మన్‌గా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్న నాయకుడు జ్ఞానేశ్వర్. **- అమరేందర్, అత్తాపూర్**

మద్దతు కూడగట్టి కాసానిని గెలిపించుకుంటాం

జనరల్ స్థానమైనప్పటికీ చేవెళ్ల ఎంపీ సీటును బీసీ నేతకు బీఆర్ఎస్ కేటాయించడం హర్షణీయం. ఇంటింటికీ తిరిగి బీసీల మద్దతు కూడగట్టి ఆయనను గెలిపించుకుంటాం. బీసీ యువత 10 రోజులపాటు కష్టపడి కారు గుర్తుకు ఓటు వేసేలా ప్రచారం చేయాలి. బీసీ ఓటర్లందరూ ఓటు హక్కును వినియోగించుకునేలా చొరవ తీసుకుంటాం.

- అజయ్, హైదర్‌గూడ

బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి

బీఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుంది. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేరుగా ప్రజలు అందుకునేలా మాజీ సీఎం కేసీఆర్ కృషిచేశారు. తెలంగాణ వాణిని ఢిల్లీలో వినిపించాలంటే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి. అన్ని విధాలుగా అనుభవం ఉన్న కాసానిని ఎంపీగా గెలిపించాలి.

- దామోదర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్, రాంరెడ్డిపల్లి, కులకచర్ల మండలం

బీసీ నేతకు పట్టం కట్టాలి

చాలా కాలం తరువాత చేవెళ్ల నుంచి బీసీ నేతకు అవకాశం లభించింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి. బీసీలకు అన్ని విధాలుగా న్యాయం జరగాలంటే బీసీ నేతను ఎన్నుకోవాలి. బీసీలకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

- గండి లక్ష్మణ్, మాజీ సర్పంచ్, చాపలగూడెం, కులకచర్ల మండలం

ప్రతి పైసాకూ ఖర్చు చూపాలి

- రంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక
- ఎన్నికల నిబంధనలపై అభ్యర్థులకు అవగాహన
- పాల్గొన్న ఎన్నికల పరిశీలకులు

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక

రంగారెడ్డి, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ) : ఎన్నికల్లో అభ్యర్థుల తరపున ఖర్చుచేసే ప్రతి పైసానూ ఎన్నికల వ్యయం కింద జమ చూపెట్టాలని రంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక అన్నారు. సోమవారం రాజేంద్ర నగర్‌లోని నారం గెస్ట్ హౌస్‌లో ఎన్నికల సాధారణ పరిశీలకుడు రాజేందర్ కుమార్ కటారియా, వ్యయ పరిశీలకుడు రాజీవ్ చావ్రా, సెంథిల్ కుమార్‌లతో కలిసి రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలో చేసే ఖర్చుల లెక్కింపుపై అభ్యర్థులకు వివరించారు.పార్టీ ద్వారా అభ్యర్థి తరపున ఖర్చు చేసే ప్రతి పైసానూ పకడ్బందీగా ఎన్నికల వ్యయం కింద జమ చూపెట్టాలని ఆదేశించారు. ఖర్చు చేసిన వ్యయంపై మే 3, 7, 11 తేదీల్లో జనరల్ అబ్జర్వర్, వ్యయ అబ్జర్వర్, ఆర్వోల సమక్షంలో ఇన్‌స్పెక్షన్ ఉంటుందని తెలిపారు.

నియమ, నిబంధనలను పాటించాలి

ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) అనుమతి లేకుండా పోలింగ్ రోజున, మే 12, 13 తేదీల్లో ప్రింట్ మీడియాలో ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించకూడదని సూచించారు. వివిధ రాజకీయ పక్షాలు, అభ్యర్థులు, ఇతరులు ఎవరైనా సరే ముందస్తుగా ఎంసీఎంసీ ద్వారా అనుమతి కోసం దరఖాస్తు చేసుకుని ధ్రువీకరణ పొందాలన్నారు. లేకపోతే ఎన్నికల కమిషన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం తగు చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే రీతిలో ఆవేశపూరితమైన, తప్పుదోవ పట్టించే, ద్వేషపూరిత ప్రకటనలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వబడదని ఆయన స్పష్టం చేశారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలు, ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వైలెన్స్ టీంల బాధ్యతలను ఈ సందర్భంగా అభ్యర్థులకు తెలియజేశారు. కోడ్ ఉల్లంఘించకుండా రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు సహకరించాలని కోరారు. అభ్యర్థులు పర్మిషన్ కోసం సువిధ పోర్టల్‌ను వినియోగించుకోవాలని, రాజకీయ ర్యాలీలు, క్యాంపెయిన్ వంటి కార్యక్రమాలకు 48 గంటలకు ముందస్తుగా పర్మిషన్ తీసుకోవాలని తెలిపారు. 7 నియోజకవర్గాలతో కూడిన కార్యక్రమాలకు పర్మిషన్ కోసం ఆర్ఓ పరిధిలో, అసెంబ్లీ సెగ్మెంట్‌లవారీగా అయితే ఏఆర్ఓల వద్ద నుంచే పర్మిషన్ తీసుకోవచ్చన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, ఎన్నికల నోడల్, అభ్యర్థులు, అభ్యర్థుల ఏజెంట్లు, సంబంధిత అధికారులున్నారు.

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న పలు పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లు

ప్లాట్లు అమ్ముకొని పార్టీ కోసం పనిచేశాం

అయినా ప్రాధాన్యత లేదని మండలస్థాయి నాయకులను నిలదీసిన సీనియర్ నాయకుడు సత్యనారాయణ



పార్టీ నేతలతో వాగ్వాదం పెట్టుకుంటున్న సీనియర్ నాయకుడు సత్యనారాయణ

మొయినాబాద్, ఏప్రిల్ 29 : ప్లాట్లు అమ్ముకొని పార్టీ కోసం పని చేశాం.. పార్టీలో పాతవారికి ప్రాధాన్యత ఎక్కడ ఉందని ఓ సీనియర్ నాయకుడు మండల స్థాయి నాయకులను నిలదీశారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా మొయినాబాద్‌లో కార్యకర్తల సమావేశం ముగిసిన అనంతరం పార్టీ సీనియర్ నాయకుడు, తోలుకట్టా మాజీ సర్పంచ్ బొలిగిద్ద సత్యనారాయణ మండల స్థాయి నాయకులపై తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేశారు.

పార్టీ బలోపేతం కోసం సొంత ప్లాట్లు అమ్ముకొని పని చేశాను. సొంత లాభం కోసం పార్టీని ఎప్పుడూ వాడుకోలేదు. కనీసం మండలస్థాయి పార్టీ సమావేశాలు అయినప్పుడు ప్రాధాన్యత ఇవ్వండి. పార్టీ సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు పాతవారికి కనీసం ప్రాధాన్యత లేదు. కనీసం మమ్ములను గుర్తించండని పార్టీ మండల అధ్యక్షుడు మాణెయ్యను వేడుకున్నారు. ఎందుకు మరిచిపోతున్నారని ఆవేదన వెళ్లగక్కారు.

సత్యనారాయణను చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జి భీంభరత్ సముదాయించారు. పార్టీలో అందరికీ ప్రాధాన్యత ఉంటుందని నచ్చజెప్పారు. మండలస్థాయి నాయకులు వెళ్లిపోయిన తరువాత పార్టీలో ఉన్న కొందరు వివిధ గ్రామాలకు చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు సత్యనారాయణకు బాసటగా నిలిచారు. మండల స్థాయి నాయకులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ.. పాత వారిని పక్కన పెట్టి కొత్తవారికి ప్రాధాన్యత ఇస్తున్నారు.. ఇలాగైతే కుదరదు.. కాంగ్రెస్ రెబల్‌గా గ్రూప్ ఏర్పాటు చేయాలని అనుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు భగ్గుమనే రోజులు దగ్గరలోనే ఉన్నాయని కాంగ్రెస్ కార్యకర్తలే అంటున్నారు.

ఉపాధి హామీ పనుల్లో జాప్యం తగదు

వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి అధికారులతో టెలీ కాన్ఫరెన్స్

వికారాబాద్, ఏప్రిల్ 29 : జిల్లాలో ఎన్ఆర్ఈజీఎస్ పనుల్లో జాప్యం జరుగకుండా కూలీల సమీకరణ చేస్తూ లక్ష్యం మేరకు ముందుకెళ్లాలని వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. సోమవారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడుతూ.. ప్రతి రోజూ లేబర్ సమీకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఎంపీడీవోలు, ఎంపీవోలు తమ పరిధిలో ఉన్న గ్రామాలను పర్యవేక్షించాలన్నారు. పొలాలకు వెళ్లే రోడ్ల పనులను రైతులతో సమన్వయపరుచుకొని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. భూమి చదును చేయడం, పొలాలకు వెళ్లే దారులను క్లియర్ చేసి మట్టి రోడ్డు వేయడం, ముండ్ల పొదలు తొలగించాలని తెలిపారు. పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్, వీధి లైట్లు, నర్సరీ, హరితాహారం తదితర గ్రామ సమస్యలపై సమావేశాలు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించేలా ముందుకెళ్లాలన్నారు. గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా, గ్రామస్థాయిలో పరిపాలనా పరంగా పనులు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ పనుల్లో లేబర్ సమీకరణ చేస్తూ అనుకున్న లక్ష్యం చేరుకోవాలన్నారు. లేబర్ మొబిలైజేషన్ తక్కువ ఉన్న గ్రామాలపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. పూర్తి చేసిన పనులన్నింటికీ ఎఫ్‌టీవో జనరేట్ చేయాలని సూచించారు. ఎక్కడైతే మిషన్ భగీరథ నీటి సరఫరాలో సమస్య ఏర్పడితే వెంటనే అధికారులు స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కొంతమేర గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని, ఇంకా కొన్ని గ్రామాల్లో పనులు జరగాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండలాలవారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. టెలీ కాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీఏ శ్రీనివాస్, డీపీవో జయసుధ, సంబంధిత అధికారులు ఉన్నారు.

సి-విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

రంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక

రంగారెడ్డి, ఏప్రిల్ 29 (నమస్తేతెలంగాణ): చేవెళ్ల ఎంపీ ఎన్నికలు పారదర్శకంగా జరగడానికి ప్రజలు సి-విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక సోమవారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలో ఇప్పటివరకు సి-విజిల్ యాప్ ద్వారా 108 ఫిర్యాదులు రాగా పరిష్కరించినట్లు తెలిపారు. జిల్లాలో ఓటర్లను ప్రలోభాలు పెట్టినా, ఓటరును భయభ్రాంతులకు గురి చేసినా లేదా బలవంతంగా ప్రభావితం చేసిన సి-విజిల్ యాప్ ద్వారా ఎవరైనా సమాచారం ఇవ్వవచ్చన్నారు. ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో సమస్యను పరిష్కరించబడుతుందన్నారు. సి-విజిల్ యాప్‌ను ప్లే స్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని, సమస్యను ఎప్పటికప్పుడు ఫొటో లేదా వీడియో తీసి సమస్యను సంక్షిప్తంగా టైప్ చేసి పంపించాల్సి ఉంటుందని సూచించారు. సి-విజిల్ ద్వారా చేసే ఫిర్యాదుదారుల పేర్లు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా జరగాలంటే ప్రజలు తమ కళ్ల ముందు కనిపిస్తున్న అన్యాయాన్ని వెంటనే సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. రంగారెడ్డి జిల్లా ప్రజానీకం సి-విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

1 నుంచి 31 వరకు వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు

వికారాబాద్ జిల్లా యువజన క్రీడల అధికారి హనుమంతరావు

వికారాబాద్, ఏప్రిల్ 29 : మే 1 నుంచి 31 వరకు వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను నిర్వహించనున్నట్లు వికారాబాద్‌జిల్లా యువజన క్రీడల అధికారి హనుమంతరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 10 శిక్షణా శిబిరాలు, పట్టణ ప్రాంతాల్లో 5 శిక్షణ శిబిరాలను కేటాయించినట్లు చెప్పారు. వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, చైర్‌పర్సన్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారి అనుమతితో క్రీడా శిక్షణలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో వేసవి శిక్షణ శిబిరాల్లో కోచింగ్ నిర్వాహకులకు రూ.4వేల గౌరవ వేతనంతో పాటు స్పోర్ట్స్ మెటీరియల్‌ను, క్యాంప్స్ ముగిసిన తరువాత సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో సీనియర్ ప్లేయర్, కోచ్ సహకారంతో పే అండ్ ప్లే పద్ధతిలో నిర్వహించబడుతాయన్నారు. శిక్షణా శిబిరాలను అండర్ -14 బాలబాలికలు ఉపయోగించుకునేలా తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని కోరారు. ఇతర సమాచారం నిమిత్తం 9676638201ని సంప్రదించాలని ఆయన తెలిపారు.

'కన్హా'లో బాబూజీ మహరాజ్ 125 జయంతి వేడుకలు



కన్హా శాంతి వనంలో నిర్వహించిన బాబూజీ మహరాజ్ 125 జయంతి వేడుకలకు అతిథులుగా హాజరైన మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, భారత మాజీ చీఫ్ జస్టిస్ ఎన్.వి.రమణ

సిటీబ్యూరో, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ) : నగర శివారులోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన కన్హా శాంతి వనంలో బాబూజీ మహరాజ్ 125 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలకు అతిథులుగా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, భారత మాజీ చీఫ్ జస్టిస్ ఎన్.వి.రమణ హాజరయ్యారు. బాబూజీ మహరాజ్ జయంతి నేపథ్యంలో కన్హా శాంతి వనంలో 8 రోజులపాటు నిర్వహించే బందారా కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ్‌నాథ్ కోవింద్ మాట్లాడుతూ.. బాబూజీ మహరాజ్‌లోని కరుణ, వినయం, సమదృష్టి వంటి లక్షణాలను అలవర్చుకోవడానికి ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలన్నారు. శ్రీరామచంద్ర మిషన్ అధ్యక్షుడు దాజీ మాట్లాడుతూ.. బాబూజీ మహరాజ్ ఈ రోజు మనలో ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తూనే ఉన్నారని, ఆయన స్ఫూర్తి తనను తాకని రోజు లేదన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై రాసిన పుస్తకాలను మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, భారత మాజీ చీఫ్ జస్టిస్ ఎన్.వి.రమణ ఆవిష్కరించారు.

పోలీసు అధికారులను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవు

ఎస్పీ కోటిరెడ్డి

ధారూరు, ఏప్రిల్ 29 : పోలీసు అధికారులను ఇబ్బందులకు గురిచేసినా, విధులకు ఆటంకం కలిగించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ కోటిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. ధారూరు మండలానికి చెందిన రాజు అనే వ్యక్తి తన నాన్న చనిపోయిన కేసులో పోలీసు అధికారులు తమకు న్యాయం చేయడం లేదని డీఎస్పీ, ఎస్పీకి ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదన్నారు.. రాజు వాళ్ల నాన్న చనిపోయిన కేసు దర్యాప్తులో ఉందని, ఆ కేసు దర్యాప్తు పూర్తిగా న్యాయపరంగా నిష్పక్షపాతంగా కొనసాగుతుంది. ఫిర్యాదుదారులు ఎలాంటి అపోహలను నమ్మవద్దన్నారు. రాజు పోలీసు అధికారులపై నిరాధారమైన ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. పోలీసు అధికారులను ఇబ్బందులకు గురిచేసినా, విధులకు ఆటంకం కలిగించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు..

కులకచర్ల పోలీస్టేషన్‌లో పట్టుబడ్డ డబ్బులతో ఎస్ఐ అన్వేశ్‌రెడ్డి, పోలీసులు, బాధితుడు

రూ.10 లక్షలు సీజ్

కులకచర్ల, ఏప్రిల్ 29 : ఆధారాలు లేకుండా రూ.10 లక్షలు కారులో తరలిస్తుండగా పట్టుకొని సీజ్ చేసినట్లు కులకచర్ల ఎస్ఐ అన్వేశ్‌రెడ్డి తెలిపారు. సోమవారం కులకచర్ల మండలం అంతారం గేటు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా.. గండీడ్ గ్రామానికి చెందిన అభినవరెడ్డి తన వెన్యూ కారులో రూ10 లక్షలు తరలిస్తుండగా పట్టుకున్నట్లు